క్లుప్తంగా

జగనన్న చేదోడుకు 65 మంది దరఖాస్తు

బల్లికురవ: సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రజకులు, నాయీ బ్రాహ్మణులు, టైలరింగ్ వృత్తిలో ఉన్నవారికి చేయూత నిచ్చేందుకు ప్రవేశ పెట్టిన జగనన్న చేదోడుకు 65 మందికి దరఖాస్తు చేసినట్లు ఎంపీడీవో సీహెచ్ కృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున ఈ నెలాఖరుకు సొమ్ము జమ చేస్తారని ఎంపీడీవో చెప్పారు.

సర్వేను సక్రమంగా పూర్తిచేయాలి



సర్వేపై అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో

బల్లికురవ: ప్రభుత్వం దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ప్రజలకు చేయూత నిచ్చేందుకు ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేను సక్రమంగా పూర్తిచేయాలని ఎంపీడీవో సీహెచ్‌కృష్ణ కోరారు. గ్రామాల వారీగా జరుగుతున్న సర్వేపై సచివాలయ వలంటీర్లు, ఎఎన్‌ఎంలు, ఎంఎల్ హెచ్‌పీ, ఆశ వర్కర్లకు ముందుగానే శిక్షణ ఇస్తున్నామని సోమవారం మల్లాయపాలెం గ్రామంలో, వేమవరం గ్రామంలో ఇంటింటా జరిగే సర్వేను ప్రజలు సహకరించాలన్నారు. దీర్ఘకాలిక వ్యాధులు, పోషకాహార లోపం ఉన్నవారిని గుర్తించి నివేదిక అందజేస్తారని, నివేదికలతో ఈ నెలాఖరునుంచి అక్టోబర్ వరకు ఉచిత వైద్యశిబిరాలు నిర్వహిస్తారని ఎంపీడీవో వివరించారు.

రామకూరులో ఈ-క్రాప్ నమోదు



ఈ-క్రాప్ నమోదు చేస్తున్న వ్యవసాయాధికారులు

జే.పంగులూరు: మండల పరిధిలోని రామకూరు గ్రామంలో ఆదివారం 2023కు సంబంధించిన ఖరీఫ్ సీజన్‌లో పంట నమోదు కార్యక్రమాన్ని ఏవో సుబ్బారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ పంటలు సాగు చేసే ప్రతి రైతు తప్పనిసరిగా రైతు భరోసా కేంద్రం అధికారిని కలిసి ఈ-క్రాప్ నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఈ-క్రాప్ నమోదు చేసుకునేందుకు వారం రోజులు మాత్రమే గడువుందని తెలిపారు. కార్యక్రమంలో వీఏఏ పృథ్వీ, రైతు పాల్గొన్నారు.

చీరాలలో ప్రధాని జన్మదిన వేడుకలు



పూజలు నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

చీరాల అర్బన్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా ఆదివారం బీజేపీ చీరాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక వీరరాఘవస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. కేశవ గోత్రంతో అర్చన చేయించి అనంతరం గడియార స్తంభం సెంటర్‌లో స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బండారుపల్లి హేమంత్‌కుమార్, మువ్వల రమణరావు, తడవర్తి చంద్రశేఖరరావు, అర్వపల్లి కుమార్, నాగేశ్వరరావు, ప్రసాద్, బ్రహ్మం, సాంబయ్య, బక్క మనోహర్, రామస్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇనుప కంచెను ఢీకొన్న బైక్

అద్దంకి రూరల్: బైకు అదుపుతప్పి సర్వీస్ రోడ్డుకు ఉన్న గ్రిల్స్‌ను ఢీకొని వ్యక్తికి గాయాలయ్యాయి. ఈఘటన శనివారం అర్ధరాత్రి జరగ్గా ఆదివారం వెలుగులోకి వచ్చింది. అందిన సమాచారం మేరకు కొరిశపాడు మండలం పీ గుడిపాడుకు చెందిన నూకతోగి సింగయ్య బైక్ మీద వస్తున్నాడు. మేదరమెట్ల–నార్కెట్ పల్లి నామ్ రహదారిపై అద్దంకి పట్టణంలోని జగనన్న మహిళా మార్టు వద్దకు రాగానే అదుపుతప్పటంతో రోడు సైడు మార్జిన్‌లో ఉన్న ఇనుప కంచెకు ఢీకొని తలకు గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది వాహనంలో క్షతగాత్రుడిని అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆవిర్భావంతోనే ఐక్య ఉద్యమాలు

చీరాల అర్బన్: ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆవిర్భావం జరిగాకే ఆర్టీసీలో ఐక్య ఉద్యమాలు పెరిగాయని యూనియన్ సీనియర్ నాయకులు బొమ్మిడి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం ఏపీఎస్ఆర్టీసీ ఎస్ డబ్ల్యూఎఫ్ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని స్థానిక కార్యాలయంలో నిర్వహించారు. డిపో కమిటి అధ్యక్షుడు కేబీకే రెడ్డి జెండా ఆవిష్కరించారు. సీఐటీయూ పట్టణ కార్యదర్శి ఎం.వసంతరావు మాట్లాడుతూ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసినప్పటికి ప్రభుత్వ ఉద్యోగులులా రాయితీలు రావడం లేదన్నారు. ప్రతి సంఘానికి యాజమాన్యంతో మాట్లాడే హక్కు ఉందన్నారు. కార్యక్రమంలో తులసిరావు, రాంబాబు పాల్గొన్నారు.

మట్టి వినాయకా.. అందుకో పూజలు

- నేడు వినాయక చవితి
- మట్టి విగ్రహాల పంపిణీ
- పందిళ్ల ఏర్పాట్లు, సందడి చేయనున్న యువత, చిన్నారులు

మార్టూరు/చినగంజాం: విఘ్నాలు తొలగించే బొజ్జ గణపయ్య పండుగ సందర్భంగా పలు స్వచ్ఛంద సంస్థలు మట్టి వినాయకులను పింపిణీ చేశాయి. ఆదివారం మార్టూరులో మట్టితో తయారు చేసిన 2 వేల విగ్రహాలను ఓ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పంపిణీ చేశారు. స్థానిక రాయల్ స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు స్వయంగా తయారు చేసిన విగ్రహాలను గ్రామంలో ప్రజలకు పంచి పెట్టారు. మార్టూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు.



అద్దంకిలో వినాయక మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న రోటరీక్లబ్ సభ్యులు



పర్చూరులో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న రోటరీ సభ్యులు



మార్టూరులో మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



కొమ్మినేనివారిపాలెం ముస్తాబైన వినాయక పందిరి

➤ రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్ ఆధ్వర్యంలో పర్చూరు రోటరీ గంగ వద్ద మట్టి వినాయక ప్రతిమలు, వినాయక వ్రత కల్పం పుస్తకం పంపిణీ చేశారు. రొటేరియన్ కొల్లా నరేంద్ర కుమార్ చేతుల మీదుగా పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు ఎస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ పర్యావరణానికి దోహదం చేసేందుకు మట్టి వినాయక ప్రతిమలు అందజేస్తున్నామని చెప్పారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి పంబి సదానందరెడ్డి, కోమటి ఆంజనేయులు, పీ ఉదయ్ భాస్కర్, గడ్డిపాటి శ్రీనివాసరావు, కోట శ్రీనివాసరావు, పాటోలు వెంకన్న, పీ చంద్రం, కారుమూడి సుబ్బారెడ్డి, తేళ్ల రమేష్‌చంద్ర పాల్గొన్నారు.

అద్దంకిలో మట్టి విగ్రహాలు పంపిణీ..

అద్దంకి రూరల్/బల్లికురవ: వినాయక చవితి సందర్భంగా అద్దంకి పట్టణంలోని ఎల్ఐసీ ఆఫీస్ పక్కన రోటరీక్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో భక్తులకు సాయంత్రం వినాయక మట్టి విగ్రహాలు గణపతి వ్రతకల్ప పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ అధ్యక్షుడు చిన్ని మురళీ కృష్ణ, కార్యదర్శి చప్పిడి వీరయ్య, కొల్లా భవనేశ్వరీ, షేక్ మహమ్మద్ రఫీ, తమ్మన శ్రీనివాసరావు, మల్లాది శ్రీనివాసరావు, యు. దేవపాలన, చందూరి మురళీ సుధాకరరావు, శ్రీలక్ష్మీ, జాగర్లమూడి శికుమారి, పీఎల్‌వీ నరసింహారావు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో..

వినాయక చవితి సందర్భంగా అద్దంకి మండల ఆర్యవైశ్య సంఘం, వాసవి సేవాదళ్, యువజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక పోలీస్‌స్టేషన్ సమీపంలో, గాంధీబొమ్మ సెంటర్, కన్యకా పరమేశ్వరీ అమ్మవారి దేవాలయం వద్ద, 500 వినాయక మట్టి ప్రతిమలను ఉచితంగా పంచిపెట్టారు. కార్యక్రమంలో అద్దంకి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కూరపాటి రామకోటేశ్వరరావు, అద్దంకి మున్సిపల్ వైస్‌చైర్మన్ దేశు పద్మేష్, ఆర్యవైశ్య నాయకులు గుంటూరు మాధవరావు, గోపు శ్రీనివాసరావు, యువజన సంఘం అధ్యక్షుడు చీదెళ్ల ఉదయ్‌కుమార్, జవ్వాది నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

➤ బల్లికురవ మండలం కొమ్మినేనివారిపాలెం గ్రామంలో నేటి బ్రదర్స్ ఆధ్వర్యంలో చవితి వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేశారు.

వేటపాలెంలో..

వేటపాలెం: రైల్వే స్టేషన్ రోడ్డులో గల రోటరీ కమ్యూనిటీ హాలులో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో 600 మట్టి గణపతి విగ్రహాలను క్లబ్ సభ్యులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా క్లబ్ అధ్యక్షుడు బట్టా మోహన్‌రావు మాట్లాడుతూ మట్టి వినాయకుడి విగ్రహాల ద్వారా ప్రకృతికి ఎటువంటి హాని జరగదని తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శ ఏవీ సురేష్, కోశాధికారి టి కోటేశ్వరరావు, సభ్యులు కొత్త శ్రీనివారావు, కారంచేటి శివరామకృష్ణ, ప్రతి వెంకట సుబ్బారావు, పొగడ దండ రవికుమార్, ఖదీర్‌బాషా, నారాయణ నాగభూషణం, పీ ప్రసాద్ తదితరులు ఉన్నారు.



అద్దంకిలో విగ్రహాలు పంపిణీ చేస్తున్న ఆర్యవైశ్య సంఘం



వేటపాలెం: మట్టి గణపయ్య విగ్రహాలు పంపిణీ

ఘనంగా విశ్వకర్మ జయంతి ఉత్సవాలు



విశ్వకర్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ సునీత, సురేష్



అద్దంకిలో విశ్వకర్మ మహాయజ్ఞంలో పాల్గొన్న భక్తులు, కమిటీ సభ్యులు



చీరాలలో పంచ బ్రహ్మలకు విశ్వకర్మ పురస్కారాలు అందజేస్తున్న సభ్యులు



ముప్పవరంలో విశ్వకర్మ జయంతి

చీరాల అర్బన్/వేటపాలెం: విశ్వకర్మ జయంతి సందర్భంగా నియోజకవర్గంలోని విశ్వకర్మ, విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం రాత్రి స్థానిక పాపరాజుతోటలోని చీరాల-పేరాల విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీలో సందు పంచ బ్రహ్మలు (5 వృత్తులు)లకు విశ్వకర్మ సేవా పురస్కారాలను అందించారు. సభకు చీరాల నియోజకవర్గ అధ్యక్షులు వంగివరపు శివనాగేశ్వరరావు అధ్యక్షత వహించగా రాష్ట్ర విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు గొర్రెపాటి ప్రభాకర విశ్వకర్మ హాజరయ్యారు. విశ్వకర్మ జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించి జీవో 24ను విడుదల చేయడం సంతోషకరమన్నారు. రాష్ట్ర సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పంచ వృత్తిదారులైన గొన్నాబత్తుల జయశంకర్, వంగివరపు సత్యనారాయణ, మారోజు జగదీష్ విశ్వకర్మ, కొల్లూరి మృత్యుంజయాచారి, కడలి మల్లిఖార్జునరావులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు కడలి జగదీష్, జిల్లా విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమ సంఘ గౌరవాధ్యక్షులు వంగివరపు చిత్తరంజన్ శర్మ, ప్రధాన కార్యదర్శి జీ కోటిలింగాచారి, కోశాధికారి ఉండవల్లి కృష్ణమూర్తి, చీరాల నియోజకవర్గ గౌరవాధ్యక్షులు ఫణిదెపు శివాంజనేయప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఓలేటి రవిచంద్ర, కోశాధికారి మంగళగిరి పిచ్చయాచారి తదితరులు పాల్గొన్నారు. అలానే చీరాలలోని శాఖా గ్రంథాలయంలో విశ్వకర్మ జయంతి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ డి.ధనమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

☛ వేటపాలెం రైల్వే స్టేషన్ రోడ్డులోగల సాయి పబ్లిక్ స్కూల్ ప్రాంగణంలో విశ్వకర్మ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ పోతుల సునీత ముఖ్య అతిథిగా పాల్గొని విశ్వకర్మ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో పోతుల సురేష్, బుల్లిబాబు, తదితరులు పాల్గొన్నారు.

అద్దంకిలో..

అద్దంకి రూరల్/జే.పంగులూరు: అద్దంకి పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో స్థానిక కమఠేశ్వరస్వామి దేవాలయంలో విశ్వకర్మ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా వేద పండితుడు కుందుర్తి హనుమచార్యుల బృందంచే పతాకావిష్కరణ మహాయజ్ఞం, పూర్ణాహుతి నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఆళ్లగడ్డ వీర సుందరాచారి, పొన్నపల్లి మల్లికార్జునరావు, అనంతు మరళీరామ్మోహన్‌రావు, దంతనాల కనకరత్నాచారి, ఉయ్యూరు శ్రీరాములు, గొల్లపాటి వెంకటాచారి, చందవలిల్ల అన్నపూర్ణచారి, జల్దీ శర్మ, చెన్నుపల్లి ఆంజనేయులు, తెనాలి రామబ్రహ్మం, సోడా సుబ్బారావు, బదిరీ నాగులు, భక్తులు పాల్గొన్నారు.

☛ అద్దంకి శాఖా గ్రంథాలయంలో విశ్వకర్మ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో 32 మంది విద్యార్థులు, మందా జోసఫ్, ప్రభాకర్, నరేష్, ఆంథోని, కల్కి, చంద్రశేఖరరెడ్డి పాల్గొన్నారు.

☛ జే.పంగులూరు మండల పరిధిలోని ముప్పవరం సాయిబాబా ఆలయంలోని కళ్యాణ మండపంలో విశ్వబ్రాహ్మణసేవా సంఘం ఆధ్వర్యంలో గాయత్రీ సమేత విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలు నిర్వహించారు. పంగులూరు, మార్టూరు మండలాల నుంచి అత్యధిక సంఖ్యలో విశ్వబ్రాహ్మణులు హాజరయ్యారు. కార్యక్రమంలో మండల విశ్వబ్రాహ్మణుల సంఘం అధ్యక్షుడు మచ్చా వెంకటేశ్వర్లు, ఇంకొల్లు ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు మచ్చా అనంతచారి సభ్యులు సిద్దు బొల్లాపల్లి, సాంబశివరావు, చిరంజీవి, రాజేష్, సిద్ది సుబ్బారావు, సురేష్, శ్రీహర్ష, వినయ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉత్సవాలు



చినగంజాంలో గణేష్ ఉత్సవ కమిటీలకు సూచనలిస్తున్న ఎస్ఐ సురేష్

చినగంజాం: వినాయక చవితి పురస్కరించుకొని నిర్వహించే ఉత్సవాలను ప్రజలకు ఇబ్బంది లేకుండా శాంతి భద్రతలకు భంగం కలగకుండా నిర్వహించుకోవాలని ఎస్ఐ కే సురేష్ సూచించారు. ఆదివారం మండలంలోని వివిధ పంచాయతీలలో గణేష్ ఉత్సవ కమిటీలతో పోలీస్ స్టేషన్ ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఉత్సవ కమిటీలకు ఆయన పలు సూచనలు ఇచ్చారు. ఎవరైనా శాంతి భద్రతలకు భంగం కలిగించేందుకు ప్రయత్నిస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని పంచాయతీలకు చెందిన ఉత్సవ కమిటీలు పాల్గొన్నారు.

బల్లికురవ: మండలంలోని 21 పంచాయతీలో ఆదివారం సాయంత్రానికి పోలీసు శాఖ నుంచి 25 విగ్రహాలు ఏర్పాటుకు అనుమతులు తీసుకున్నట్లు ఎస్సై వీ. వేమన తెలిపారు. అనుమతులు లేకుండా విగ్రహాలు ఏర్పాటు చేసిన మైకులతో హోరెత్తిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

తీరప్రాంత పరిశుభ్రత సామాజిక బాధ్యత



తీరప్రాంత పరిశుభ్రతపై సూచనలందిస్తున్న భీమయ్య



తీరప్రాంతాన్ని శుభ్రం చేస్తున్న ఉద్యోగులు, ఎన్జీవోలు

చీరాల టౌన్: పర్యాటకంగా ఆకర్షించే వాడరేవు సముద్ర తీర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి సామాజిక బాధ్యతని పలువురు అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అన్నారు. 'స్వచ్ఛ సాగర్-స్వచ్ఛ సురక్ష' కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని వాడరేవు గ్రామంలో సముద్ర తీర పరిశుభ్రత కార్యక్రమంతో పాటుగా గ్రామంలో అవగాహన ర్యాలీ, సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన బాపట్ల జిల్లా అటవీశాఖ అధికారి భీమయ్య, మెరైన్ సీఐ కే శ్రీనివాసరావు, ఎస్సై పీ సుబ్బారావు, ఐఎన్‌సీవోఎస్ శాస్త్రవేత్త విఘ్నేష్, చీరాల ఎఫ్‌డీవో రాజ్‌కుమార్ మాట్లాడారు. ఆహ్లాదమైన, పరిశుభ్రత కలిగిన సముద్ర తీర ప్రాంతంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ తీరప్రాంత పరిశుభ్రతలో పాలు పంచుకోవాలన్నారు. తీరప్రాంత గ్రామాల్లో నివశించే ప్రజలు, పర్యాటకంగా వచ్చే పర్యాటకులు ప్లాస్టిక్ వాడకాలను ఆపేసి తీరాన్ని శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం సముద్ర తీరాన్ని శుభ్రంగా ఉంచేలా వ్యర్థ పదార్థాలను తొలగించి బ్లీచింగ్ చల్లారు. కార్యక్రమంలో నేషనల్ గ్రీన్ కోర్ కో-ఆర్డినేటర్ పవని భానుచంద్రమూర్తి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు చంద్రారెడ్డి, ఫారెస్ట్ రేంజర్ శ్రీదేవి, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మత్స్యకారులు, మెరైన్ సిబ్బంది పాల్గొన్నారు.

తీరంలో సండే సందడి



సముద్రంలో స్నానాలు చేస్తున్న పర్యాటకులు

చీరాల టౌన్: వాడరేవు సముద్ర తీరం ఆదివారం పర్యాటకులతో కోలాహలంగా మారింది. వినాయక చవితి పండుగ సెలవులు కావటంతో వివిధ జిల్లాలకు చెందిన ప్రజలు తమ కుటుంబ సభ్యులతో సరదాగా గడిపేందుకు వాడరేవు తీరానికి చేరుకున్నారు. చీరాల, పర్చూరు, అద్దంకి, ప్రత్తిపాడు, గుంటూరు, చిలకలూరిపేట, నర్సరావుపేట ప్రాంతాలతో పాటుగా తెలంగాణా రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు వాహనాల్లో తమ కుటుంబ సభ్యులతో వాడరేవు చేరుకుని స్నానాలు ఆచరించి తీరంలో సందడిచేశారు. చిన్నారులు, యువకులు ఉత్సాహంగా కేరింతలు కొడుతు సముద్రంలో స్నానమాచరించి ఆనందోత్సాహాలతో గడిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా మెరైన్ ఎస్సై పసుపులేటి సుబ్బారావు ఆధ్వర్యంలో సివిల్ పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

శింగరకొండకు కాలినడకన క్రీడాకారులు



శింగరకొండకు చేరుకున్న ఖోఖో క్రీడాకారిణులు

అద్దంకి రూరల్: వరుసగా మూడేళ్ల విజయాలతో హ్యాట్రిక్ సాధించిన ప్రకాశం జిల్లా ఖోఖో అసోసియేషన్ బాలికల జట్టు ఆదివారం ఈదర గ్రామం నుంచి అద్దంకి మండలంలోని శింగరకొండకు కాలినడకతో చేరుకున్నారు. కార్యక్రమంలో అంతర్జాతీయ క్రీడాకారుడు పీ. శివారెడ్డి, జాతీయ మహిళా క్రీడాకారులు 25 మంది, ప్రకాశం జిల్లా ఖోఖో సెక్రటరీ బీ. కాశీ విశ్వనాథరెడ్డి, ఆంధ్ర ఖోఖో అసోసియేషన్ సెక్రటరీ ఎం సీతారామిరెడ్డి, బాపట్ల జిల్లా ఎస్జీఎఫ్ సెక్రటరీ ఎం. విష్ణుప్రసాద్, పీఈటీలు రాము, సోము, మధు, శివారెడ్డి పాల్గొన్నారు.

సామాజిక సేవలోనే ఆనందం



రోగులకు పరీక్షలు చేస్తున్న వైద్యులు పున్నారావు

చీరాల: పద్మశాలీ ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ (పివా) ఎల్లప్పుడు సేవా కార్యక్రమాల నిర్వహణకు ముందంజలోనే ఉంటుందని బీసీ కమిషన్ మెంబర్, పివా మెంబర్ అవ్వారు ముసలయ్య అన్నారు. ఆదివారం మండలనని బుర్లవారిపాలెం పంచాయతీలోని సాయికాలనీ గ్రామంలో పివా ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో పట్టణంలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ జీవీ పున్నారావు, డాక్టర్ రాధిక, డాక్టర్ చెన్నకేశవ, డాక్టర్ సుచరితలు శిభిరానికి హాజరైన వారికి అన్నీ రకాల వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రతినిధులు వి.వెంకటేశ్వర్లు, టి. రామాంజనేయులు, రమేష్‌బాబు, మల్లికార్జున, తదిరులు పాల్గొన్నారు.

నాస్తికోద్యమ వైతాళికుడు పెరియార్



అద్దంకిలో రామస్వామి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాలమహానాడు నాయకులు



మార్టూరులో రామస్వామి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బెంజిమన్

అద్దంకి రూరల్: నాస్తికోద్యమ వైతాళికుడు పెరియర్ రామస్వామి అని మాల మహానాడు అద్దంకి నియోజకవర్గ అధ్యక్షుడు అంకం కిరణ్ కుమార్ అన్నారు. ఆదివారం స్థానిక అంబేడ్కర్ భవన్‌లో పెరియర్ రామస్వామి 145వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ దళితుల ఆలయ ప్రవేశానికి పోరాటం చేశారన్నారు. కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నక్కా కాంతారావు, ఎజీపీ వై రమేష్, తంగిరాల వెంకటేశ్వర్లు, మందా జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

మార్టూరు: ప్రముఖ సంఘ సంస్కర్త, హేతువాది పెరియార్ రామస్వామి 144వ జయంతి వేడుకలను మార్టూరులో ఘనంగా నిర్వహించారు. స్థానిక రాంనగర్, నేతాజీ కాలనీల మధ్య సమతా సైనిక దళ్ పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొల్లాపల్లి బెంజిమన్ రామస్వామి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.